విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 29, డిసెంబర్ 2024

విశాలాంధ్ర పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో మండల కార్యదర్శి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో శనివారం విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2025వ సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 72 వసంతాలు పూర్తి చేసుకున్న పురాతన పత్రిక జాతీయ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలను పొందుతోందని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని కొనియాడారు. ప్రజా సమస్యలను నిత్యం అధికారుల దృష్టికి తీసుకెళుతూ పరిష్కారానికి నిత్యం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో విశాలాంధ్ర విలేఖరి మహమ్మద్ పరుక్, తెలుగు యువత నాయకులు కోదూరు నీలకంఠారెడ్డి, టీడీపీ నాయకులు రూపునేని రాజశేఖర్ నాయుడు, నరసింహ చౌదరి, పదమల గురు ప్రసాద్, మహమ్మద్ రఫిక్ పాల్గొన్నారు.

గ్రామైక్య సంఘాలు బలోపేతం కావాలి : పీడీ

విశాలాంధ్ర-ఆత్మకూరు: గ్రామైఖ్య సంఘాలు బలోపేతం కావాలని పిడి ఈశ్వరయ్య మహిళాసంఘాలకు సూచించారు. ఆత్మకూరులో శనివారం జరిగిన మండల సమాఖ్య ఈసీ సమావేశానికి పీడీ బి.ఈశ్వరయ్య విచ్చేసి మహిళాసంఘాలకు పలు సూచనలు చేశారు. సంఘ సభ్యులు బ్యాంకు లోన్లు, తీసుకొని పారిశ్రామి కవేత్తలుగా ఎదగాలని, రుణాలు బాగా కట్టాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిపిఎం ఫైనాన్స్ సత్యనారాయణ, ఏరియా కోఆర్డినేటర్ టి.సుభద్రమ్మ, శ్రీనిధి ఏజీఎం హనుమేష్ కెనరాబ్యాంక్ మేనేజర్ బాలకొండయ్య, యాంకర్ భాస్కర్ నాయుడు, ఏటీఎం పద్మావతి, సీసీలు వెంకట్ నారాయణ శ్రీరాములు, కొండయ్య, సాయి అంజలి పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-శెట్టూరు: రెవెన్యూ రికార్డులు సక్రమంగా ఉంటే భూ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఎంపీడీవో రఘు రామారావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలో చింతర్లపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ ఈశ్వరశెట్టి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో భూ సమస్యలను నిబంధనల మేరకు ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌కుమార్‌రెడ్డి, మండల సర్వేయర్ మున్వర్‌భాష, వీఆర్వో తిప్పేస్వామి, మంజుల, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వ్యవసాయ భూమిలో 12అడుగులు రస్తా ఉండాల్సిందే..

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో ప్రభుత్వ అసైన్మెంట్ వ్యవసాయ భూమిలో ఇతర రైతులకు రస్తా లేదు అని చెప్పే అధికారం ఏ రైతుకూ లేదని 12 అడుగుల రోడ్డు వదలాల్సిందేనని అనంతపురం రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ (ఆర్డీఓ) గుత్తా కేశవనాయుడు అన్నారు. హంపాపురం గ్రామంలో తహశీల్దార్ పి.విజయకుమారి ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆర్డీఓ హాజరై రైతులు, ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను విన్నారు. 2006 నుంచి తన భూమి ఆక్రమణలో ఉందని తనకు ఇప్పించాలని కోరారు. చుక్కల భూమిని 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు రైతులు తన అనుభవంలో ఉన్నట్లు ఆర్.హెచ్. కాపీ, మ్యానువల్ ఈసీ, ఆన్లైన్ ఈసీ, లింక్ డాక్యుమెంట్లు చూపించాలన్నారు. తన భార్య సాగు చేసుకుంటున్న భూమికి అసైన్మెంట్ డి.పట్టా ఇస్తామని రెవెన్యూ అధికారులు ఏడాది క్రితం వివరాలు సేకరించి పట్టా ఇప్పటికీ ఇవ్వలేదని ఓ రైతు ఆర్డీఓను కోరగా దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దారును ఆదేశించారు. కార్యక్రమంలో సర్వే రామాంజనేయులు, ఆర్ఐ కరుణాకర్, వీఆర్ఓ శిరీష, ఎంపీటీసీ మోదుపల్లి రవి, గోనుగుంట్ల జయప్ప, సర్వేయర్ ప్రతాప్ పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని కలుదేవనహళ్లి గ్రామంలో శనివారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైంది. దీంతో ఇంట్లో ఉన్న టి.వి, బియ్యం, బీరువా, బట్టలు, ఇతర సామాగ్రి, కాలిపోయాయి. దాదాపు రూ.5లక్షల ఆస్తినష్టం వాటిల్లింది బాధితుడు కృష్ణ భార్య గంగమ్మ, కుమారుడు వెంకటేష్‌తో కలిసి మొక్కజొన్న సొప్పకోత పనులకు వెళ్లారు. తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గుడిసెకు నిప్పంటుకుంది. అ సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. టీడీపీ నాయకులు సోమనాథ్ గౌడ్ బాధితులను పరామర్శించి రూ.5 వేలు నగదు, నిత్యావసర సరుకుల అందించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు. గుడిసెను పరిశీలించి నివేదిక కలెక్టర్‌కు పంపిస్తామని తహసీల్దార్ మునివేలు తెలిపారు.

విధి నిర్వహణలో ఉన్న అధికారిపై దాడి చేయడం అమానుషం

విశాలాంధ్ర-రాయదుర్గం : విధి నిర్వహణలోఉన్న అధికారిపై వైసీపీ నాయకుడు సుదర్శన్‌రెడ్డి దాడి చేయడం అమానుషమని, అతనిపై వెంటనే రౌడీషీట్ కేసు నమోదు చేయాలని ఆమ్‌ఆద్మీ పార్టీ వెంకట రమణ బాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు.విధి నిర్వాహణలో ఉన్న గాలివీడు ఎంపీడీఓ వైసీపీ నాయకులు దాడి చేయడం మంచిది కాదన్నారు. చిన్నచిన్న సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోకుండా ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మరెప్పుడూ అధికారులపై దాడులు జరగకుండా కూటమి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

వివాహిత అదృశ్యం.. కేసు నమోదు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని దొడగట్ట గ్రామానికి చెందిన ఒక మహిళకు 10 సం.ల. క్రిందట పెళ్లి కాగా, నలుగురు పిల్లలు సంతానం. పుట్టింటి నుండి గుమ్మగట్ట మండలంలోని తన భర్త వద్దకు పోతున్నానని తల్లితో చెప్పి ఇంటి నుంచి పది రోజుల కిందట వెళ్ళిపోయింది, భర్త వద్దకు పోకపోవడంతో, చుట్టుపక్కల విచారించినా జాడ తెలియలేదు. దీంతో తల్లి ఎల్లమ్మ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

నిరుద్యోగ సమస్యలు పరిష్కరించండి ...

రాప్తాడు నియోజకవర్గం ఏఐవైఎఫ్ సమావేశంలో సీపీఐ కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం : నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు ప్రస్తుత సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో శనివారం& అఖిలభారత యువజన సమాఖ్య రాప్తాడు నియోజక వర్గం మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి దనుంజయ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి మల్లికార్జున, కార్యదర్శివర్గ సభ్యులు రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ అధ్యక్షులు ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ... వెనుకబడిన జిల్లాల నిరుద్యోగులకు ఏ ప్రభుత్వం వచ్చిన తీవ్ర అన్యాయం జరుగుతోందని, చదువుకున్న విద్యార్థులకు సరైన ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలస పోయి చాలీచాలని జీతాలతో ఒక పూట తింటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువత గంజాయి డ్రగ్స్ వాడకంలో జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్ గంజాయి నియంత్రణలో ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందాయన్నారు. యువతను సన్మార్గంలో నడిచే విధంగా ఏఐవైఎఫ్ రాబోయే రోజుల్లో పని చేయాలని కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాజీ ఏఐవైఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ... యువతకు ఉపాధి దొరకకపోవడంతో దేశంలో ప్రతి రోజు 40 నుంచి 45 మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి అని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి ,భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులుగా గుర్తించినా విద్య వ్యాపారంగా మారిందని వైద్యం మాఫియా వల్ల అందరికీ అందడం లేదని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదని ఆరోపించారు. నూతన పరిశ్రమలలో యువతకు ఉపాధి, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చేయాలని కోరారు.

ఏఐవైఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. రాయదుర్గంలో నిర్వహించబడుతున్న ఏఐవైఫ్ 20వ జిల్లా మహాసభల్లో రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవా లని నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ప్రభుత్వా శాఖల్లో ఖాళీ ఉన్నా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించిన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మహిళలపై జరుగుతున్న దాడులకు, వివిధ సామా జిక, ఆర్థిక రాజకీయ, నూతన పరిశ్రమలు నెలకొల్పా లన్నారు. కియా పరిశ్రమల్లో 70 శాతం మంది ఉపాధి కల్పనతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. అనంత జిల్లా ఏఐవైఎఫ్ రాప్తాడు నియోజకవర్గం నూతన సమితి అధ్యక్షుడు హరీష్, ఉపాధ్యక్షులు మధు, గురుమోహన్, మణికంఠ, ప్రధాన కార్యదర్శి ధనుజయ, సహాయ కార్యదర్శిలు శ్యామ్ ప్రసాద్, వంశీ, చందు 15 మందితో కౌన్సిల్ సభ్యులను ప్రతిపాదన చేయగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల సహాయ కార్యదర్శి సనప రామకృష్ణ, మాజీ ఏఐవైఫ్ నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏవడ్డే పాలెంలో సీపీఐ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కుందుర్పి మండలం వడ్డే పాలెంలో సీపీఐ శతాబ్ది వేడుకల సందర్భంగా శనివారం ఎర్రజెండా ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సంజీవప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు నరసింహప్ప పార్టీ జెండా ఆవిష్కరించగా, తాలూకా సహాయ కార్యదర్శి గోపాల్, మండల కార్యదర్శి శివలింగప్ప, కంబదూరు మండల కార్యదర్శి తిరుపాల్, రాజకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంజీవప్ప మాట్లాడుతూ సిపిఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరంలోకి అడుగు పెట్టిందని దేశంలో వివిధ ప్రాంతాలలో గ్రూపులుగా పనిచేస్తున్న కమ్యూనిస్టు యువకులు రష్యా విప్లవస్ఫూర్తితో బ్రిటీష్ వలసపాలన నుండి దేశాన్ని విముక్తి చేయడానికి స్వాతంత్రం కావాలని కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. నాటినుండి నేటి వరకు పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎర్రజెండా పోరాటాలు చేస్తున్నదని భవిష్యత్తులో కూడా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో వడ్డేపాలెం గ్రామ సిపిఐ కార్యదర్శి మంజునాథ్, సహాయ కార్యదర్శి విరుపాక్షి, నాగభూషణ్, గోవిందు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

30న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-పుట్లూరు : పుట్లూరు మండలంలోని చింతకుంట గ్రామంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. పుట్లూరు మండలంలో 30వ తేదీ సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ, సిపిఎం, పార్టీల మండల కార్యదర్శులు డి.పెద్దయ్య, సూరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆయన వ్యాఖ్యలను ఉపసంహరిం చుకోవాలని, కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని, దేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు, పార్టీలకు అతీతంగా లౌకిక ప్రజాస్వామిక శక్తులు పెద్దఎత్తున పాల్గొని 30వతేదీ జరుగు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కోరారు. కార్యక్రమంలో డీహెచ్‌పిఎస్ మండల అధ్య క్షులు, డి.పెద్దు, భాస్కర్‌రెడ్డి, నారాయణ, టీ.పెద్దయ్య, బాలారం గప్ప, జె.పెద్దయ్య, టీ.ఆదినారాయణ, ఓబయ్య పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌దారులపై చర్య తీసుకోండి..

విశాలాంధ్ర-తాడిపత్రి: కోమలి పంచాయతీ కార్యదర్శి అక్రమ లేఅవుట్ దారులపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని కోమలి గ్రామస్తుడు, పాఠశాల చైర్మన్ సుంకర పెద్దిరాజు శనివారం మీడియా ముఖంగా ప్రశ్నించారు. ఈనెల 16వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కోమలి గ్రామ రెవిన్యూ భూమి 91,92,101, 157,197 తదితర సర్వే నెంబర్లలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారులు కలిసి పంచాయతీ అప్రూవల్ లేకుండా, పంచాయతీ నిబంధనలు విరుద్ధంగా అక్రమ లేఅౌట్ వేశారని ఫిర్యాదు చేశాను... కలెక్టర్ ద్వారా పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు అందింది. క్షేత్ర స్థాయిలో మాత్రం పంచాయతీ కార్యదర్శి అక్రమ లేఔట్ దారులకు నోటీసులు ఇవ్వలేదు, చర్యలు చేపట్టలేదు. అంటే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కి ఫిర్యాదు ఇచ్చిన అర్జీకే పరిష్కారం చూపకపోతే సామాన్య ప్రజలు పంచాయతీ కార్యదర్శి వద్దకు పోతే ఏ విధంగా స్పందిస్తాడో ఇట్టే అర్థం అవుతుందన్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అయోడిన్ లోపంపై కళాజాత

విశాలాంధ్ర-పుట్లూరు: ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో స్మార్ట్ ఆశీర్వాద్ ప్రాజెక్ట్‌లో భాగంగా శనివారం ఐటీసీ వారి సహకారంతో అనంతపురం జిల్లాలోని 40 గ్రామాలలో ఐజిటి జిల్లా కోఆర్డినేటర్ దరగయ్య అధ్యక్షతన కళాజాత జరిగింది. ఐజిడి స్టాఫ్ సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ రహీనా, పోతులయ్య, రమణమ్మ ఆధ్వర్యంలోసూక్ష్మ పోషకాలు, శాఖహారంపైన కళాజాతా ద్వారా ఫేస్ కళా జాతా బృందం టీం లీడర్ ప్రముఖ కళాకారుడు తరిమెల రాజు, తిప్పయ్య స్వామి, బాలు, నిర్మల, సరోజ, బృందంచే లోలూరు, ఆకులేడు, మద్దిరేపల్లి గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఐజీడీ జిల్లా కోఆర్డినేటర్ దరగయ్య, సర్పంచ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఎం.ఎల్ హెచ్ మౌనిక పాల్గొన్నారు,

ఉపాధిని సృష్టించే ఆలోచనలను ఆవిష్కరించాలి

విశాలాంధ్ర-జెఎన్టీయుఏ: ఉపాధిని సృష్టించే ఆలోచనలను ఆవిష్కరించాలని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇన్చార్జి వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. శనివారం జేఎన్టీయూ ఆడిటోరియంలో స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ విభాగం అధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలను పురస్కరించుకుని వీసీ, స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ విభాగాధిపతి ఆచార్య బి. మోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంబించారు. వీసీ మాట్లాడుతూ.. టెక్నాలజీలో మార్పులను అందిపుచ్చుకొని విద్యార్థులు రాణించాలని కోరారు. అవకాశాల నిధి ఎంబీఏ అని.. సమయాన్ని నిర్దేశించుకుని.. లక్ష్యాల వైపు పయనిస్తూ సరికొత్త.. సమాజ అభ్యున్నతకు తోడ్పాటు అందించేలా ఉండాలన్నారు. మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య బి.చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో పోటీ తత్వాన్ని ఎదుర్కోగల శక్తి సామర్థ్యాలు, నైపుణ్యాలు కలిగి ఉండాలని, విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపకులపతి, విభాగాధిపతి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ లక్షున్న, డా.బసయ్య, డా.జయ రామిరెడ్డి, డా.విశ్వనాథ్, డా జాకీర్ హుషేన్ పాల్గొన్నారు.

పప్పు శనగ పంట పరిశీలన

విశాలాంధ్ర-కణేకల్లు: మండలంలోని మల్యం గ్రామంలో శనివారం వ్యవసాయ అధికారులు శనగపప్పు పంటను పరిశీలించారు. శనగపప్పు తెగుళ్ల రోగం రాకుండా ఇంకా శెనగ చెట్టు పెరగడానికి తగిన సలహాలు రైతులకు తెలిపారు. రైతులకు శనగ సాగులో ఇంకా ఏమైనా సలహాలు కావాలంటే దగ్గరలోని వ్యవసాయ కేంద్రాలను సంప్రదించవచ్చని తెలిపారు.

పేదల బియ్యం బకాసురులను శిక్షించాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: పప్పూరు రోడ్డు చిన్న పడమల గ్రామ సమీపంలో ఉన్న సివిల్ సప్లై గోడౌన్ వద్ద శనివారం పేదల బియ్యం బకాసురులను శిక్షించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి శ్రీకాంత్‌రెడ్డి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై గోడౌన్ అధికారి శంకరయ్యపై చర్యలు తీసుకోవాలని తాను శుక్రవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేయగా దీనికి అనుగుణంగా జిల్లా సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ సుధాకర్ రెడ్డి గోడౌను తనిఖీ చేసి తక్కువ తూకం వేస్తున్న కాటాను పరిశీలించారని, అయితే ఆ కాటాకు లీగల్ మెట్రాలజీ శాఖ వేసిన సీలు లేదన్నారు ఎందుకు ఆ సీలు లేదని ఉన్నతాధికారులు గోడౌన్ అధికారి శంకరయ్యను అడగగా కాటా మరమ్మత్తులు చేయించానని సమాధానం చెప్పారు. లీగల్ మెట్రాలజీ శాఖ వేసిన సీలును తీయాలంటే ఆ శాఖ అనుమతి అవసరం. శుక్రవారం తాను విలేకరుల సమావేశంలో చెప్పిన మాటలు విని ఆ కాటాకు మరమ్మ తులు చేయించారన్నారు. ఉన్నతాధికారులు తన కింది స్థాయి అధికారిని కాపాడాలని చూస్తున్నారే తప్ప, అవకతవకలకు పాల్పడుతున్న సివిల్ సప్లై గోడౌన్ అధికారి శంకరయ్యపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కే.నరసింహచారి, హేమంత్, శివ పాల్గొన్నారు.

జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

విశాలాంధ్ర, గుంతకల్లు : రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్. పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణం పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో వినూత్నంగా బేల్దారి పని చేస్తూ కూరగాయలు విక్రయిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముఖ్య అతిథులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.3580 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులు బేల్దారి పని కూరగాయలు అమ్ముకున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మా ప్రభుత్వం ఫీజు నెంబర్సుమెంటు, వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు లెక్కచేయకుండా ప్రభుత్వం నుంచి మాకు స్పష్టమైన హామీ వస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థుల పైన ఒత్తిడి తెస్తున్నారన్నారు.. ఉద్యోగం వచ్చినప్పటికీ సర్టిఫికెట్లు లేక చేతికి వచ్చిన ఉద్యోగం వెళ్లిపోయిందని బాధతో రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలు వైపువెళ్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యా సంవత్సరం కూడా ప్రారంభమైన నేటికీ జీవో నెంబర్ 77 పైన ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరం అన్నారు. చలో సీఎం కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, వెంకట్ నాయక్, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రోహిత్ శివమణి నాయకులు సేక్షవాలి ,సమీర్, రాజేష్, లక్ష్మన్న, రాజేష్ కుమార్, జయరాం, మధుసూదన్, భాస్కర్ పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్మెంట్,వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలి

30న విజయవాడలో ఐక్య విద్యార్థి సంఘాల నిరసనను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-జెఎన్టీయుఏ : రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు 3580 కోట్లు విడుదల చేయాలని పిజి విద్యార్థులకు శాతంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఈనెల 30న విజయవాడలో జరిగే దీక్షలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని శనివారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనం లో ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ, ఏఐఎన్ఏ వైఎస్ఆర్సిపి ,ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనుమల నరేష్, వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐఎస్ఏ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంత రాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు 3580 కోట్లు తక్షణమే విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలన్నారు. డబ్బులు చెల్లిస్తేనే విద్యార్థులకు పరీక్షలకు అనుమతి చేస్తామని కళాశాల యాజమాన్యాలు చెపుతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం పేపర్ ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ఎన్నికలలో ఇచ్చేటువంటి హామీ పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ దగ్గర ఈ నెల 30వ తేదీన జరిగే నిరసన దీక్షకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆంజనేయులు, వంశీ, మంజునాథ్, ఎన్ఎస్యుఐ నాయకులు చైతన్య, గిరి, వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులు కైలాష్ శారీక్ పాల్గొన్నారు.

ఈ కేవైసీ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-శింగనమల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియలో భాగంగా పీఏసీఎస్ లు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన రైతుల వివరాలు ఈ కేవైసీ నమోదు వేగవంతం చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న పేర్కొన్నారు. శనివారం సోదనపల్లి, నిదనవాడ, సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిజిటలైజేషన్‌లో భాగంగా పిఎసిఎస్ లు రైతులకు సేవలు అందిస్తున్నాయని వాటిలో భాగంగా రికార్డులు కంప్యూటర్ వికరణ చేస్తున్నందున అందుకు సంబంధించిన ఈ కేవైసీని సచివాలయ సిబ్బంది వేగవంతం చేయాలని, అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రేపు అమీత్ షా అనుచితవాఖ్యలపై వామపక్షాల నిరసన

విశాలాంధ్ర-పామిడి : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్ సమావేశంలో చేసిన అనుచిత వాఖ్యలను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సమర్థించడంపై ఆదివారం వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఎం సిపిఐ (ఎమ్ఎల్) రైతుకూలి సంఘం ప్రజాసంఘాలు నిరసనలు చేపట్టనున్నట్లు సీపీఐ, సీపీఎం మండల సీనియర్ నాయకులు కె.రహీం అనిమిరెడ్డి, మల్లేషులు తెలిపారు. శనివారం స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు దగ్గర వున్న సీపీఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం నుంచి ఎద్దులపల్లి రోడ్డులోని అంబేద్కర్ సర్కిల్ వరకు పెద్దఎత్తున ర్యాలీగా వెళ్లి అక్కడ భహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత పౌరులుగా ప్రతిఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రహీం అనిమిరెడ్డి మల్లేషు ఇమామ్ మాబు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలి

నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ

విశాలాంధ్ర-శింగనమల : నాయీ బ్రాహ్మణులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు మంజూరు చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఎం ఆదినారాయణ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని స్థలం 1982లో అప్పటి ఎండోమెంట్ అధికారులు స్థలాలు వేలం వేశారని, ఈ స్థలాలు మెయిన్ రోడ్డుకు ఉన్న స్థలాలు వేలం పాటలో కొనుగోలు చేశారని, ఇందులో కొంత భాగం హిందూ స్మశాన వాటికకు ఆనుకొని ఉన్నందున మిగిలిన ప్లాట్లు ఎవరు కొనుగోలు చేయుటకు ముందుకు రాకపోవడంతో మిగిలిపోయాయని, ఈ స్థలాన్ని నాయీ బ్రాహ్మణులకు కేటాయించాలని కోరారు, మండల కేంద్రంలో ఎండోమెంట్ దేవాలయాల్లో నాయీ బ్రాహ్మణులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గ్రామంలో నివాసమున్న నాయి బ్రాహ్మణులకు 15 కుటుంబాలకు 2 సెంట్లు చొప్పున మంజూరు చేసి కూటమి ప్రభుత్వం అందించు ఉచిత గృహాలు నిర్మించుకొనుటకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు పి.విజయ కుమార్, కడియాల కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

పీసీ వైద్య విద్యార్థులకు ఎండోస్కోపీ సర్జరీలపై శిక్షణ

విశాలాంధ్ర-అనంతపురం: ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురంలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు జాన్సన్ అండ్ జాన్సన్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యం తో ఎండోస్కోపీ,లాప్రోస్కోప్ సర్జరీ ల పైన శిక్షణా కార్యక్రమాన్ని 2 కోట్ల విలువైన బస్ లో ఏర్పాటు చేసారు.ఈ బస్ లో 2 రోజుల పాటు వైద్య విద్యార్థులు శిక్షణ తీసుకోనున్నారు.ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్య రావు మాట్లాడుతూ... వైద్య విద్యార్థులు ఇలాంటి నూతన వైద్య చికిత్సల పైన అవగాహన కలిగి ఉండడం చాలా అవసరం అని, సులభతరంగా రోగులకు సర్జరీ నిర్వహించవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్నిపోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఉపయోగించుకుని నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ అండ్ జాన్సన్ నుంచి వచ్చిన శిక్షకులు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పర్యవేక్షకులు ఆచార్య డాక్టర్ ఆత్మరాం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తెలుగు మధు,ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్,అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ ఉమా మహేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 29, డిసెంబర్ 2024

దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి : భారత దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శనివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించి, భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసినటువంటి మహెూన్నత వ్యక్తి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని వారి మృతి జీర్ణించుకోలేని ఘటనని అన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఈ దేశానికి రెండు సార్లు ప్రధానమంత్రి గా ఆర్బీఐ గవర్నర్ గా , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, కేంద్ర ఆర్థిక మంత్రిగా భారతదేశం ఆర్థికంగా నిలదుక్కోవటంలో ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదగడంలో మన్మోహన్ సింగ్ పాత్ర మరచిపోలేనిదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం,విద్యా హక్కు చట్టంతో పాటు దాదాపు 14 రకాల చట్టాలను సామాన్యులకు, పేద, బడుగు, బలహీన వర్గాలకు అందుబాటులోకి తీసుకొని వచ్చి చరిత్ర పుటల్లో నిలిచిపోయారని తెలిపారు.

నేరాల నియంత్రణకు త్వరలో డ్రోన్ల ఏర్పాటు : ఎస్పీ

విశాలాంధ్ర-తనకల్లు : నేరాల నియంత్రతో పాటు మండలంలో పోలీసులు నిఘా ఉండేందుకు త్వరలో డ్రోన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ రత్న తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా శనివారం సందర్శించారు. ఈ వార్షికంలో జరిగిన కేసులు ఎన్ని పెండింగ్లో ఉన్నాయో ఆరాతీసి వాటిని త్వరితగతి న పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పలు నేరాల్లో పట్టుబడిన వాహనాలను వేలం పాట నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలపై. వేధింపులు బాల్యవివాహాలు వీటన్నిటిపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఇలాంటి చర్యలు జరగకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా మలుపుల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు వాహనదారులు తప్పనిసరిగా రికార్డులతో పాటు లైసెన్సులు కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలు ఇస్తే వారి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కదిరి డి.ఎస్.పి శివ నారాయణ స్వామి, రూరల్ సీఐ నాగేంద్ర తనకల్లు ఎస్సై గోపి,నల్లచెరువు ఎస్ఐ మక్బుల్ భాష పోలీస్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులపై పర్యవేక్షణ ఉండాలి

విశాలాంధ్ర-కదిరి: తల్లిదండ్రులు విద్యార్థులు చేస్తున్న కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఎస్పీ వి. రత్న పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నిజాంవలీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పౌర హక్కులపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యం దేశంలో కులవివక్షకు తావు లేకుండా జీవనం సాగించాలని కోరారు. యువత గంజాయి తాగుడు, మాదక ద్రవ్యాలపై ఆసక్తి చూపడం బాధాకరమన్నారు. ముఖ్యంగా కదిరి ప్రాంతంలో 14 నుండి 18 సంవత్సరాల అమ్మాయిలు అబ్బాయిలు మిస్సింగ్ అవుతున్నారని ఇటువంటి వాటిపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని తెలిపారు. కార్యక్రమంలో. డీఎస్పీ నారాయణ స్వామి, ఆర్డీవో వివిఎస్ శర్మ, ఎంపీడీవో పోలప్ప, తహసిల్దార్ మురళీ కృష్ణ, సిఐలు నారాయణ రెడ్డి, నాగేంద్ర పాల్గొన్నారు.

సర్వీస్ ప్రొవైడర్స్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ.. ధర్మవరం పురపాలక సంఘం నందు సర్వీస్ ప్రొవైడర్స్ అభ్యర్థుల ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ రకములైన సర్వీస్ ప్రొవైడర్స్ అనగా కార్పెంటర్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, గ్లిజర్, టీవీ, ఏసీ రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైయర్ రిపేరు చేసేవారు, బ్యూటీషియన్ (మగ, మహిళలు) మొదలగు సేవలు అందించే వారి నుండి దరఖాస్తు సేకరణతో పాటు నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇప్పించి ఎన్ఎస్డిసి ద్వారా సర్టిఫికెట్స్ తో పాటు అర్హత పొందిన వారికి హెూమ్ ట్రయలింగ్ ఆన్లైన్ ప్లాట్‌ఫాం ద్వారా వీరిని ఆన్ బోర్డ్ చేసి జీవనోపాధి కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు జనవరి 5వ తేదీ లోపు మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వీస్ ప్రొవైడర్స్ రిజిస్ట్రేషన్ మేళా కూడా నిర్వహించబడునని తెలిపారు. అర్హత గల అభ్యర్థులందరూ ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, విద్యార్హత సర్టిఫికెట్, పాస్ ఫోటోలు 2తో కలిసి అన్ని జిరాక్సు కాపీలు వెంట తీసుకొని రావాలని తెలిపారు.

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిషా రాజీనామా చేయాలి

- అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడటం దారుణం
- దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి
- సీపీఐ, సీపీఎం నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ధర్మవరం : అంబేద్కర్‌ను అవమాన పరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని, తదుపరి దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ధర్మవరం సిపిఎం కార్యాలయంలో విలేకరులతో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఎం పట్టణ కార్యదర్శి జంగాలపల్లి మాట్లాడుతూ... అంబేద్కర్ స్ఫూర్తి బాటలో నడిచే కోట్లది మందిని అమిత్‌షా అవమానించారన్నారు. గిరిజనులు, వెనుక బడిన వర్గాలు, మైనారిటీలు, పేదలకు అంబేద్కర్ ఆయన జీవన విధానం ఆదర్శం అని, అలాంటి నేతను అవమానించిన అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించా లని ప్రధానిని డిమాండు చేశారు. లేదంటే అమిత్ షానే స్వయంగా వైదొలగాలని స్పష్టం చేశారు. బాబాసాహెబ్ సిద్ధాంతాలకు బీజేపీ వ్యతిరేకమని విమర్శించారు. 'బాబా సాహెబ్ రాజ్యాంగ నిర్మాత. దేశానికి దిశానిర్దేశం చేసిన గొప్ప నేత, దేశంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా అనేక అంశాలను బిజెపి పరేపిస్తుదని దానికి మణిపూర్ సంఘటన ఉదాహరణ మని మణిపూర్‌లో గత ఏడాదికి పైగా జరుగుతున్న తీవ్ర హింసాత్మక పరిస్థితులను వాటిని అదుపు చేయడంలో కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం తీవ్రంగా విఫలం అయిందని ఆరోపించారు. పార్లమెంటులో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ "పదేపదే అంబేద్కర్ అని ఎందుకంటారు? అంబేద్కరుకు బదులు ఏ హిందూ దేవుడినైనా తలచుకుంటే స్వర్గానికి వెళ్తారు" అని వ్యాఖ్యానించడం దుర్మార్గం అని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను కించపరుస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలనే దురుద్దేశ్యంతో మోడీ, అమిత్ షా నేతృత్వంలో మతవాదాన్ని నెత్తికెత్తుకుని బిజెపి పాలకులు వ్యవహరిస్తున్నారు అని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపికి స్వంతంగా మెజారిటీ రాకపోవడంతో తటపట ఇస్తున్నారన్నారు. జమిలీ ఎన్నికల పేరుతో ఫెడరల్ స్ఫూర్తికి తూట్లుపొడుస్తున్నారని తెలిపారు. రాష్ట్రాల హక్కులను హరించి కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని తీసుకువచ్చేందుకు మోడీ సర్కార్ ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ను కించపరచిన అమితా ష క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్సైచ్ భాష, సిపిఐ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట నారాయణ, సిఐటియు నాయకులు ఆదినారాయణ, రైతు సంఘం కార్యదర్శి మారుతీ ప్రసాద్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సకల రాజా, రామగిరి మండల సిపిఐ కార్యదర్శి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం వృత్తిలో చేసిన సేవలు తీపి గుర్తులు : ఆర్డీఓ

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఉద్యోగి తాను చేసిన వృత్తిలో చేసిన మంచి పనులు సేవలు తీపి గుర్తుగా ఉంటాయని, అవే మంచి గుర్తింపు ఇస్తాయని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో ఉప తహసిల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న గాజుల లక్ష్మీదేవి పదవీ విరమణ సందర్భంగా శనివారం ఆత్మీయ అభినందన సత్కార సభను నిర్వహించారు. తొలుత లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ లక్ష్మీదేవి చేసే వృత్తిని కుటుంబం కన్నా దైవంగా భావించి సేవలు కొనసాగించిందని తెలిపారు. ఏనాడు కూడా విధుల్లో పనులు పెండింగ్ లేకుండా సేవా భావంతో పనిచేసి ఉన్నతాధికారుల వద్ద మంచి గుర్తింపు పొందారని తెలిపారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తనకు అప్పగించిన విషయాలపై ప్రత్యేక దృష్టి, అనుసరణ, పని ముగించాలన్న తాపత్రయం ఉన్నప్పుడు, సులభతరంగా ప్రజల వద్ద, అధికారుల వద్ద మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులకు బోధన చేయాలి అంటే ఆ ఉపాధ్యాయుడు కూడా నిత్య విద్యార్థి అవుతాడని తెలిపారు. ఇక లక్ష్మీదేవి తన వృత్తినే దైవంగా భావించి సమయపాలన కూడా లెక్కచేయకుండా తన సేవలను కొనసాగించడం మా ఆర్డిఓ కార్యాలయం యొక్క అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అటు డివిజనల్ అధికారుల వద్ద ఉన్నతాధికారుల వద్ద కూడా మంచి గుర్తింపు పొందడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో తో పాటు డివిజన్ పరిధిలోని తహసిల్దార్లు, అధికారులు, సిబ్బంది లక్ష్మీదేవిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ధర్మవరం ఎమ్మార్వో నటరాజు, బత్తలపల్లి ఎమ్మార్వో స్వర్ణలత, రామగిరి ఎమ్మార్వో జమినిల్లా ఖాన్, కనగానపల్లి ఎమ్మార్వో ప్రసాద్, చెన్నై కొత్తపల్లి ఎమ్మార్వో సురేష్ కుమార్‌తోపాటు లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి..

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం-చిగిచెర్ల రైల్వే స్టేషన్ల మధ్య గల రైల్వే బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని 68-70 సంవత్సరాలలోపు వయసుగల వ్యక్తి మృతి చెందాడని శనివారం రైల్వే జీఆర్పీ ఎస్సై దేవదాస్ తెలిపారు. మృతి చెందిన వ్యక్తి సుమారు 5 అడుగుల ఎత్తు ఉంటాడని, చామన చాయ వర్ణం ఉండి, ఎరుపు బ్లూ కలర్ కలిగిన చొక్కా, బ్లూ తెలుపు కలర్ గల లుంగీ, ఎరుపు రంగు టవాలు కలిగి ఉండి, కుడివైపు భుజంపైన నల్లటి పుట్టుమచ్చ, ఎడమ వైపు చెవ్వు కింద నల్లటి పుట్టమొచ్చ కలదని తెలిపారు. ఆచూకీ తెలిసిన యెడల 9440627640, 9866715093 కు సమాచారం అందించారని తెలిపారు.

కల్యాణం.. కమనీయం

ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని శ్రీరామ భజన మందిరం, గోవింద మాల ధారణ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో తేరు బజారులో గల ఆర్యవైశ్య కొత్త సత్రంలో శ్రీ బూనీలా సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. గోవిందా మాల ధారణ సేవా కమిటీ గురు స్వామి, గౌరవ అధ్యక్షులు దేవతా కృష్ణమూర్తి మాట్లాడుతూ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో కళ్యాణోత్సవం నిర్వహించారని తెలిపారు. వందలాదిమంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయడం పట్ల సేవా కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం 4 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. గ్రామోత్సవంగా స్వామివారిని పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. సేవా కమిటీ సభ్యులు అన్నం రామాంజనేయులు జయంతి నాగానంద ప్రసాద్, వెంకటరమణ, బీరే నాగేశ్వర రావు, సంజీవ రాయుడు, కరుణాకర్, నారాయణస్వామి, బాలకృష్ణ, నాగరాజు రంగస్వామి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యం..

గుండెజబ్బుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గుండె జబ్బుల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నిడిమామిడి విష్ణు నారాయణ తెలిపారు. శనివారం మండల పరిధిలోనిగొట్లూరు గ్రామంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి నిడిమామిడి విష్ణు నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరంలో భాగంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విష్ణు నారాయణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఉచిత గుండె వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల జీవితల్లో వెలుగులు నింపే ఆలోచనతోనే ఎదవిధిగా ఈ కార్యక్రమాలు నిరావహిస్తూనే ఉంటాం అని తెలియజేసారు. శిబిరం అయిపోయిన కొద్దీ రోజులకి పరీక్షలు చేయించుకున్న వారికీ పరిస్కారం దొరికిన విషయం తెలుసుకొని మళ్ళీ ఎప్పుడు నిర్వహిస్తారని చాలా మంది ఆ గ్రామాలనుండి ఫోన్లు చేసి అడగడం జరుగుతోందన్నారు. 70 మంది వైద్య చికిత్సలు పొందారని చెప్పారు

ఆలయానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ పురంలోని శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి, త్యాగరాజ స్వామి దేవాలయ నిర్మాణం కొరకు కీర్తిశేషులు దాశెట్టి ఓబులమ్మ జ్ఞాపకార్థం, వారి భర్త దాసెట్టి నారాయణస్వామి, వారి కుమారులు దాసెట్టి సుబ్రమణ్యం, దాశెట్టి నాగరాజు, దాశెట్టి శ్రీనివాసులు కలసి లక్ష రూపాయలను విరాళంగా కమిటీ వారికి అందజేశారు. అనంతరం కమిటీ వారు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

వైద్య సేవలను ఆకస్మికంగా తనిఖీచ చేసిన వైద్యుడు

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీలో హై రిస్క్ ఏరియాలలో ఉన్న గర్భవతులకు చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వ్యాక్సినేషన్ అందినవా లేదా అని, జిల్లా ఇమ్మినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. తల్లులతో, గర్భవతులతో మాట్లాడి, వైద్యసేవల గురించి ఆరాతీశారు. వారి దగ్గర ఉన్న హెల్త్ కార్డులను వేరిఫై చేయడం జరిగింది. వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అంతే కాక డి ఐ ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ గర్భవతులకు, తల్లులకు వ్యాధి నిరోధక టీకాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు సూపర్వైజర్ రామమోహన్, శంకరమ్మ, హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, ఏఎన్ఎం పుష్ప ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని గోట్లూరు గ్రామంలో గల అనాథాశ్రమంలో అనంతపురం పట్టణంలోని విద్యుత్ ఉద్యోగి గోనుగుంట్ల నాయుడు కుటుంబ సభ్యులు, బంధ్ల రాజీవ్ చౌదరి, అనూషల కుమార్తె పూజ సంహిత పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు చలికాలంలో దుప్పటిలో పట్టుకొని దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా వారు నిర్వహించారు. తదుపరి ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- చిలమత్తూరు: స్థానిక పోలీస్‌స్టేషన్లో శనివారం ఎస్సై మున్నీర్ అహ్మద్ విశాలాంధ్ర కోర్టు క్యాలెండరును విలేఖరి నరసింహారెడ్డితో కలసి ఆవిష్కరించారు. ఎస్సై మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక నిక్కచ్చిగా అవినీతి, అక్రమాలపై వాస్తవాలు రాస్తూ పేదల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, నిరంతరం పోరాటం చేస్తున్నదని కొనియాడారు. ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేసే పత్రిక విశాలాంధ్ర అన్నారు. అదేవిధంగా మండలంలో సిపిఐ పార్టీ ప్రజలకు అండగా ఉంటూ పోరాటాలు చేసే పార్టీ అని కొనియాడారు. పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శాఖ గ్రంథాలయం తనిఖీ చేసిన కార్యదర్శి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : స్థానిక శాఖ గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. గ్రంధాలయ సెస్ బకాయిలు వసూలు చేయుటకు కృషి చేయాలని శాఖ గ్రంథాలయం అధికారిని శాంతమ్మకు సూచించారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సు, రికార్డులు కలిగి ఉండాలని సిఐ శివరాముడు అన్నారు. శనివారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోరాదని, తప్పనిసరిగా యూనిఫాం వాడాలని, ఒకటి తర్వాత ఒకటి ఆటోలో నిలబెట్టుకోవాలి అలా పాటించనిచో చర్యలు తప్పవన్నారు. పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్ల పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేయాలి

విజిలెన్స్ డీఎస్పీ నాగభూషణం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆసుపత్రికి మంచి గుర్తింపు వచ్చేలా ఉద్యోగులందరూ కూడా కృషి చేయాలని విజిలెన్స్ డి.ఎస్.పి నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అన్ని విభాగాలకు సంబంధించినటువంటి అటెండెన్స్ లను, వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది సక్రమంగా వస్తున్నారా? లేదా? ఎవరైనా దీర్ఘకాలిక సెలవులో వెళ్లారా అన్న విషయాలపై వారు పూర్తిగా ఆరా తీశారు. తదుపరి ఓపి ప్రతిరోజు ఎంతమంది వస్తున్నారు? ఫార్మసీలో మందుల స్టాకు సరిపోతోందా? లేదా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఓపిక తగ్గ వైద్యులు, ఇతరత్రా ఉద్యోగులు ఉన్నారా? లేదా అని సూపరింటెంట్ మాధవిని అడిగి తెలుసుకున్నరు. సిబ్బంది కొరత ఉన్నప్పుడు మీరు ఉన్నతాధికారులకు తెలియజేశారు? లేదా? అన్న వాటిని స్పష్టంగా అడిగారు. తదుపరి రోగులతో నేరుగా మాట్లాడుతూ సక్రమంగా వైద్య చికిత్సలు అందుతున్నాయా? లేవా? అన్న విషయాలపై వారు ఆరా తీశా రు. ఎమర్జెన్సీ వార్డు, ఆసుపత్రిలోని వివిధ వార్డులను, ఐసీటీసీ విభాగం, శవ పరీక్ష గది, ఆసుపత్రి పరిసరాలను, వారు పరిశీలించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు సక్రమంగా వైద్యాన్ని పూర్తి దశలో అందించాలని, ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని వారు సూచించారు. వైద్యముకు తగ్గ మందులను రోగులకు అందే విధంగా మరింత చర్యలను చేపట్టాలని ఆదేశించడం జరిగింది. సాధారణ తనిఖీలో భాగంగా తాను రావడం జరిగిందని, ఇక్కడ తనిఖీ చేసిన విషయాలను నివేదిక ద్వారా ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేలా తన వంతుగా తాను కృషి చేస్తానని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ మాధవి, అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ ఉదయభాస్కర్, డాక్టర్ నజీర్ డాక్టర్ హరి శ్రీనివాస్, ఏవో వాసు ప్రకాష్, సీఐ జమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించి ఇప్పుడు మొసలికన్నీరా ..!

విశాలాంధ్ర-రామగిరి: అధికారంలో ఉండగా రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. విద్యుత్ ఛార్జీలపై వైసీపీ శుక్రవారం నిర్వహించిన నిరసనలపై రామగిరి మండలం వెంకటాపురంలో ఆమె మీడియాతో మాట్లాడారు. వైసీపీ నాయకులు చేపట్టిన నిరసన ఒక ఫ్లాప్ షోను తలపించిందని ప్రజల నుంచే కాకుండా సొంత పార్టీ నాయకులు కూడా ఈ నిరసనను పట్టించుకోలేదన్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ కు, ఆ పార్టీ నాయకులకు విద్యుత్ ఛార్జీల గురించి మాట్లాడే నైతికత లేదన్నారు. వైసీపీ హయాంలో సీఎం హెూదాలో పెంచిన విద్యుత్తు చార్జీలను నిరసిస్తూ వారే నిరసనకు పిలుపునిచ్చారన్నారు. అసలు చంద్రబాబు నాయకత్వంలోని ఈ ప్రభుత్వానికి విద్యుత్తు చార్జీలు పెంచే ఆలోచన, అవసరం రెండు లేవన్నారు. 2019 నుంచి జగన్ ప్రభుత్వం ప్రజలపై రూ.35వేల కోట్ల భారాన్ని వేసిందన్నారు. అంతేకాకుండా రూ.1లక్ష 20వేల కోట్ల నష్టాల్లోకి విద్యుత్తు రంగాన్ని తోసేసిందన్నారు. గుట్టుచప్పుడు కాకుండా ఈఆర్‌సీకి ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ప్రతిపాదనలను జగన్ పంపారన్నారు. ఈ ప్రతిపాదనలు వచ్చిన 90 రోజుల్లోనే ట్రూఅప్, ఇంధన సర్దుబాటు చార్జీలపై నిర్ణయం తీసుకోవాల్సిన ఈఆర్‌సీ ఎన్నికల దాకా ఆపారన్నారు. కూటమి ప్రభుత్వమే విద్యుత్ ఛార్జీలను పెంచిందని దుష్ప్రచారం చేస్తూ రోడ్డెక్కడం సిగ్గుచేటన్నారు.

క్రీడలతో మానసిన ఉల్లాసం : సీఐ

విశాలాంధ్ర-లేపాక్షి: మానసిక, శారీరక ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా ఉండడానికి విద్యార్థులకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్ తెలిపారు. లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం ఉదయం 2024-2025 వార్షిక క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిఐ మాట్లాడుతు క్రీడాకారులు గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఎవరైనా ఎదగాలంటే కావాల్సింది క్రమశిక్షణ, సత్ప్రవర్తన, కష్టపడి పనిచేసే తత్వము అలవరుచు కోవాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగదలకు కావాల్సిన సౌకర్యాలు అన్నీ వున్నాయని, వాటిని ఉపయోగించుకుని మంచి స్థాయికి చేరుకుని విద్యాలయంకు, దేశానికి మంచిపేరు సంపాదించాలన్నారు. విద్యాలయ పూర్వ విద్యార్థి సందీప్ క్రీడలను ప్రారంభించడమే కాకుండా వంద మీటర్ల పరుగు పందెంలో పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటారు. యస్ఐ నరేంద్ర పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-గుడిబండ: స్థానిక మహాత్మాజ్యోతిరావు పూలే జూ.కళాశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ జోసెఫిన్ ప్రైజీ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆమె బాలికలను ఉద్దేశించి ప్రసంగిస్తూ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత ఒత్తిడిని ఎలా తట్టుకోవాలి మొదలైన అంశాలను వివరించారు. ఇంటర్మీడియట్ తరువాత నీట్ ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని సూచించారు. ప్రిన్సిపల్ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం కలిసిన బీజేపీ మండలాధ్యక్షుడు

విశాలాంధ్ర- నంబులపూలకుంట: అన్నమయ్య జిల్లాలో పర్యటన భాగంగా గాలివీడుకి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను బిజెపి మండల అధ్యక్షుడు షేక్ బాబ్జాన్ , మాజీ అధ్యక్షుడు కసేట్టి రామ్మోహన బీసీ నాయకుడు వెంకటరమణ తదితర మండల నాయకులు కలిశారు. కూటమి నాయకులపై ప్రభుత్వ అధికారులపై దాడులు చేస్తే సహించబోమని వారికి అండగా ఉంటామని డిప్యూటీ సీఎం తెలిపారన్నారు.

ఎంపీడీవోపై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిషత్ కార్యాలయం ఎదుట శనివారం రెవెన్యూ ఉద్యోగులు, మండల పరిషత్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, కడప జిల్లాలోని గాలివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిపై దాడి చేయడం మంచిది కాదని ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు. తహసీల్దార్ శ్రీధర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నరేష్ కృష్ణ, మండల పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆప్టా శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు నంబూరి వెంకటనాయుడు, వైయస్సార్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలోని మండల విద్యాశాఖ కార్యాలయం లో ఎంఈఓ ఖాదర్ వలిని వినతిపత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వీస్ రిజిస్టర్ అప్డేషన్, టీడీఎస్ చేయుట గురించి, 2025లో ఆప్షల్ హాలిడేస్ పై నూతన నిర్ణయం తీసుకోవాలన్నారు.టీచర్స్ ఇన్ఫర్మేషన్‌ను సీఎస్ఈ వెబ్సైట్‌లో అప్డేషన్ కోసం తగు సమయం ఇవ్వాలని, పని సర్దుబాటు సమస్యల గురించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులు రజనీకాంత్ రెడ్డి, రాజశేఖర్, హరిప్రసాద్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎస్ఐను సన్మానించిన కూటమి నాయుకులు

విశాలాంధ్ర-రొళ్ల: మండల ఎస్ఐగా బాధ్యతులు చేపట్టిన కె.వీరాంజనేయులును శనివారం మండల కూటమి నాయుకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువ కప్పి పూలమాలతో నాయుకులు సన్మానించారు. మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టీ.రంగస్వామి,భాజపా మండల కన్వీనర్ బద్రినాయక్,జిల్లా టీఎస్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు బ్యాడగేరి మూర్తి,వాల్మీకి టిఎస్ఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి ఎస్.ఎన్ కిరణ్ కుమార్,ఆసుపత్రి కమిటీ సభ్యులు రమేష్,బ్యాడగేరి కాంతరాజు, జనసేన నాయకులు ఉదయ్ కుమార్, బాబురెడ్డి, హరీష్ రత్నగిరి గోపి,భాజపా సినియర్ నాయుకులు పట్టాభిరామ్,నెట్ సెంటర్ విశ్వనాధ పాల్గొన్నారు..

ఏకల్ అభియాన్ ద్వారా సిలబస్ పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: దక్షణాంధ్రప్రదేశ్ సంభాంగ్ శ్రీ సత్యసాయి అంచల్ గోరంట్ల సంచ్ సింగిరెడ్డిపల్లి గ్రామంలో పెడబల్లి, పుట్టపర్తి, గోరంట్ల ఉపసంచ్ ల వారీగా ఏకల్ అభియాన్ మాతాజీలకు శిక్షణా తరగతులు నిర్వహించారు, ఈ శిక్షణా తరగతులలో భాగంగా మన సంస్కృతి సాంప్రదాయం దేశభక్తి పైన వారికి శిక్షణ ఇ చ్చారన్నారు. దాదాపు 30 మంది మాతాజీలు ఇందులో పాల్గొన్నారు. కోలాటం ఆటల కార్యక్రమం నిర్వహించారు. సంచ్ సమితి ఆధ్వర్యంలో ఏకల్ అభియాన్ మాతాజీలకు ఆచార్య మార్గదర్శి సిలబస్ పుస్తకాలు ఆచార్య డైరీ. నెలవారీ పిల్లల హాజరు పట్టికను సమితి అధ్యక్షులు నరెద్దుల రాజారెడ్డి చేతుల మీదుగా అందించారు, అంచల్ అభియాన్ ప్రసాద్, మూల్యాంకన్ రామాంజినేయులు, అంచల్ ప్రశిక్షణా ప్రముఖ్ వెంకటనారాయణ, సంచ్ సంస్కార్ ప్రముఖ్ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ బైక్ దుకాణం ప్రారంభం

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురంలోని హేమావతి రోడ్డు ప్రక్కలో భగవాన్ ఎంటర్‌ప్రైజెస్ ఎలక్ట్రికల్ స్కూటీ షాపును శనివారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్ గణేష్, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు జయకుమార్, టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. డీలర్ నాగేష్ కుటుంబ సభ్యులు ఈర క్యాతరాయప్ప, కెంచమ్మ తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజలకు ఎలక్ట్రికల్ స్కూటీ లను అందుబాటులోకి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీలర్ నాగేష్ కోరారు.

ఎంపీడీవోపై దాడికి నిరసన

విశాలాంధ్ర-బుక్కపట్నం : గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై వైసిపి నాయకులు దాడి చేయడంపై మండల కేంద్రంలో శనివారం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులను సహించేది లేదని, నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో శ్రీనివాసులు ,ఈఓఆర్డి అశోక్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాదిక్ అలీ,వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 29, డిసెంబర్ 2024

విద్యుత్తు చార్జీలు పెంచిన ఘనత వైసీపీదే..

విశాలాంధ్ర-శింగనమల: విద్యుత్ చార్జీల పెంపునకు వైకాపా ప్రభుత్వమే కారణమని జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షుడు తోట ఓబులేసు, యువ నాయకుడు రామ్మోహన్ ఎద్దేవా చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే నెల రోజుల్లోనే విద్యుత్ చార్జీలు పెంచి షాక్ ఇచ్చారని .ఒకసారిగా 15 శాతం విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైకాపాదే నన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత సోలార్,విండ్ పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి వెళ్ళగొట్టారన్నారు, రెండేళ్ల క్రితమే విద్యుత్ ఛార్జీలు పెంచే విధంగా అప్పటి సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారని,వైకాపా ప్రభుత్వ హయాంలో పెంచిన చార్జీల పట్ల ఆ పార్టీ నాయకులే నిరసనలు చేపట్టడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వైసిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే జనసేన కార్యకర్తల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ : రెవెన్యూ సదస్సులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ తహసీల్దార్ మహబూబ్‌బాషా తెలిపారు. శనివారం మండలంలోని కౌకుంట్ల గ్రామంలో రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించిన ఎలాంటి సమస్య అయినా ఈ సదస్సులో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. భూమికి సంబంధించిన సమస్యలే కాకుండా గ్రామంలో ఏ సమస్య ఉన్నా చెప్పాలనుకునేవారు అర్జీ రూపంలో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, సర్వేయర్లు, వీఆర్వోలు గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని జాజరకల్ గ్రామం లో కర్నాటక మద్యం విక్రయిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు పోలీసులు జాజిరకల్లు గ్రామంలో తనిఖీలు చేపట్టి ఆదినారా యణ అనే వ్యక్తి వద్ద నుండి 17 ఏపీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. కానిస్టేబుల్ మల్లికార్జున పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలి..

విశాలాంధ్ర-అనంతపురం : ఆరోగ్య కార్యకర్తలను విధుల్లోకి తీసుకోవాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్‌కు గోవర్ధన్, నర్సారెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గత 22 సంవత్సరాలుగా ఆరోగ్య కార్యకర్తలుగా విధులు నిర్వహిస్తున్నా మని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ అక్కడ ఉన్న లోటు పాట్లను ఉన్నతాధికారులకు తెలియజేసే వాళ్ళం అన్నారు. ప్రస్తుతం దాదాపు 50 ఏళ్లు పైబడిన వారిని తొలగించడంతో జీవనోపాధి లేక రోడ్డున పడ్డా మన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వాసు, శ్యామ్, ప్రతాపరెడ్డి, మునిరెడ్డి, పరశురాం, శేషగిరి, వెంకటేష్ నాయక్, నారాయణ నాయక్, మదన్, చౌడయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఎంపీడీఓ సిబ్బంది నిరసన

విశాలాంధ్ర-గార్లదిన్నె: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యోగనందరెడ్డి తన సిబ్బందితో కలిసి అన్నమయ్య జిల్లా గాలివీడులో ఎంపీడీవోపై జరిగిన దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని రాయల చెరువులో గ్రామంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి గ్రామ రెవెన్యూ సదస్సును శనివారం నిర్వహించారు. ఈ రెవిన్యూ సదస్సు లో అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు, రైతులకు ఉన్నటువంటి భూ సమస్యల పరిష్కారం కొరకు గ్రామ పరిధిలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులో రైతులు వివిధ భూ సమస్యలపై 12అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, సర్వేయర్ సుంకన్న, రెవిన్యూ సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం తగదు

విశాలాంధ్ర-రాప్తాడు:ప్రభుత్వ ఉద్యోగులపై రాజకీయ నాయకులు దాడి చేయడం తగదని ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది అన్నారు. రెండ్రోజుల క్రితం కడప జిల్లా గాలివీడు ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న జవహర్ బాబుపై జరిగిన దాడికి నిరసనగా రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓపై దాడికి సంబంధించి వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు, పంచాయితి రాజ్ ఉద్యోగులలో నైతిక స్థైర్యం నింపేందుకు కడప రిమ్స్ ఆసుపత్రికి వెళ్ళిన డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

31న పింఛన్ల పంపిణీ : ఎంపీడీవో

విశాలాంధ్ర-నార్పల: సామాజిక పింఛన్లు (ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు) ఈనెల 31న పంపిణీ ఒక్క రోజు ముందుగానే పంపిణీ చేస్తామని ఎంపీడీవో గంగావతి ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 1నూతన సంవత్సరం కావడంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఒక రోజు ముందుగానే పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనెల 31న పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామ, వార్డు సచివాలయాలకు ప్రభుత్వం ఆదేశాలు పంపింది.

రైతు రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-పామిడి: రైతు రెవెన్యూ సదస్సులతో రైతుకు ఎంతో మేలు జరుగుతోందని తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి అన్నారు. శనివారం అనుం పల్లి, ఖాదర్ పేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. ముఖ్యంగా రీసర్వే లోపాలు, పేర్లు తప్పులు అడంగల్, 1బి వంటి సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. సర్పంచ్ సుశీలమ్మ, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, డీలర్ మదన్ మోహన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు స్పందన

విశాలాంధ్ర-ఉరవకొండ:ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా ఏపీఎస్ఎస్ డిసి, ఎస్ఈఈడి ఏపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో డాక్టర్స్ రెడ్డీస్ గ్రూప్స్,క్రెడిట్ ఆక్సిస్ గ్రామీన్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళాలో 60 అభ్యర్థులు పాల్గొనగా 35మంది అభ్యర్థులకి ఉద్యోగాలు లభించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశ్రఫ్ అలీ, జనరల్ హెచ్ ఓ డి.వి.నరసింహ రెడ్డి,కళాశాల ప్రాంగణ నియామక అధికారి అలియాఫ్ హుస్సేన్, కళాశాల అధ్యాపకులు మహేష్, జయలక్ష్మి, అనిల్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పేపర్స్ పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించే ఫది మోడల్ పేపర్లను నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులేరు ఇంచార్జి హెడమాస్టర్ లక్ష్మీనరసింహులు అధ్యక్షతన జిల్లా పరిషత్ పులేరు పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులందరికీ మోడల్ పేపర్స్ ను ఉచితంగా పంపిణీకి యూటీఎఫ్ మండల అధ్యక్షులు పాళ్యం మురళి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్మజె మోడల్ పేపర్స్ ను బాగా చదివి మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించి మన ఊరికి, మీ తల్లి తండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల అధ్యక్షులు మురళి, గౌరవాధ్యక్షులు కృష్ణమూర్తి, క్రిష్టప్ప, నాగేష్, ఓబులేసు, వెంకటేష్, గంగాధర్, నాగరాజు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి ప్రేమను చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-అనంతపురం: ప్రకృతి ప్రకృతిని ప్రేమిస్తే ఆరోగ్యం ఎంతో ఉపకరిస్తుంది అని విద్యార్థులు వినూత్న ప్రయోగం చేసి అందరిచే శభాష్ అనిపించికున్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డు నందుగల ఆర్యన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యార్థులు సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యానికి కలుగు ప్రయోజనాలను చక్కగా వివరిస్తూ శనివారం ప్రయోగాత్మకంగా నిరూపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్లు నాగరాజు,సందీప్, ప్రిన్సిపాల్ లహరి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల ఆవరణంలోని 15 రోజులుగా భూమిని సాగు చేసి ఇటువంటి రసాయనిక పదార్థాలు వినియోగించకుండా సేంద్రియ పదార్థాలు లతో ఆకుకూరల పెంచి వాటి సంరక్షణ చేస్తూ ప్రకృతి పైన తమకున్న ప్రేమను చాటుకున్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆకుకూరలు ఎంత ఆరోగ్యానికి మేలు కలుగజేస్తాయో అంటూ వివరిస్తూ వాటిని ప్రదర్శన అమ్మకం చేయడం వారిలోని వ్యవసాయం పట్ల మక్కువను తెలియజేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల వెన్నంటు ఉంటూ వారికి ప్రోత్సహిస్తూ ఉన్నటువంటి సైన్స్ టీచర్ సాహిత్యాను అభినందించారు.

ఏకలవ్య వాలంటీర్లకు శిక్షణ

విశాలాంధ్ర-నంబులపూలకుంట:మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో శనివారం ఏకలవ్య వాలంటీర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సూపర్వైజర్ రాజేశ్వరమ్మ హాజరై వాలంటీర్లకు పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయిలో నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగాతీర్చిదిద్దాలని,ఎనిమిది సంవత్సరాలు

పై బడిన పిల్లలను గుర్తించి పాఠశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు మాతాజీలు,ఆచార్యులు గాండ్లపెంట,ఎన్ పి కుంట,కదిరి ఏకలవ్య వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనులలో అవకతవకలు

విశాలాంధ్ర-నార్పల : ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించేందుకు ఏర్పాటు చేసిన జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయి. కూలీలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులు పక్కదారి పడుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం క్షేత్రస్థాయి సిబ్బంది చేతివాటం వల్ల పెద్ద ఎత్తున నిధుల చెల్లింపుల్లో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు చేపట్టిన పనులపై క్షేత్రస్థాయిలో పర్యటించి సామాజిక తనిఖీలు చేయడం జరిగింది. ఉపాధిహామీలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సూచించిన వారే ఉంటారు. ఏ పార్టీ అధికారంలోఉంటే ఆ పార్టీ వారిదే హవా. గత అయిదేళ్లలో జిల్లాలో అన్నిచోట్లా వైకాపా సానుభూతిపరులే ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఉన్నారు. ఊర్లో లేని వారిని ఉపాధి పని జాబితాలో చేర్చి వారు పనిచేస్తున్నట్లు హాజరు చూపించి భారీగా ప్రభుత్వ సొమ్మును స్వాహా చేశారు.దాదాపు 20 కోట్లు రూపాయిలు పనులు నిర్వహించడం జరిగింది. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడినట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలు లేకుండానే ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని అధికారులు తూతూ మంత్రంగా నిర్వహించారు.మండల కేంద్రం ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు చేస్తూ సాఫీగా అవినీతి కొనసాగిస్తున్నారు.ప్రతి సంవత్సరం ఇలాగే పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరుగుతున్న ఉన్నతాధికారులు ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం.

వైసీపీని నడిపే సమర్థుడు ఎవరు..?

నవీన్ నిశ్చల్‌కు మళ్లీ పార్టీ పగ్గాలు రానున్నాయా..? నవీన్ కావాలంటూ క్యాడర్ కోరుకుంటుందా..?

విశాలాంధ్ర-చిలమత్తూరు:హిందూపురం నియోజక వర్గంలో వైసీపీని నడిపే సమర్థుడు ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. హిందూపురంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి గత 40 ఏళ్లుగా ఇక్కడ టిడిపి తప్ప మరో పార్టీ జెండా ఎగిరింది లేదు. వరస ఓటములతో కాంగ్రెస్, వైసిపి ఇతర పార్టీల నుండి పోటీ చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు ఆయా పార్టీల అభ్యర్థులు. వరుసగా మూడుసార్లు ఓటమిని మూట కట్టుకున్న వైసీపీ సీనియర్ నాయకుడు నవీన్ నిశ్చల్ మాత్రం తనదైన స్టైల్ లో రాజకీయం నడుపుతున్నారు. పార్టీలో ఉన్న వెన్నుపోటు దారుల నుండి వరుసగా మూడుసార్లు ఓడిపోయిన నవీన్ ఇప్పటికీ ఒక్కసారైనా ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టాలని పట్టు వీడని విక్రమార్కుడిలా పోరాటం చేస్తున్నాడు. 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తొలిసారిగా టికెట్ సాధించుకొని టిడిపి అభ్యర్థి రంగనాయకులపై ఓటమిపాలయ్యారు. 2009లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి అబ్దుల్ గని పై పోటీ చేసి కేవలం 3600 స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు నవీన్ . అప్పట్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ మూడో స్థానానికి పరిమితమయ్యారు. 2014లో వైసీపీ అభ్యర్థిగా సినీ నటుడు బాలకృష్ణపై నవీన్ నిశ్చల్ ను బరిలోకి దింపింది అధిష్టానం. బాలకృష్ణకు గట్టి పోటీ ఇచ్చి 14 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు నవీన్. 2019లో బాలకృష్ణ దూకుడుకు కళ్లెం వేయాలని నవీన్ తన కేడర్ ను సిద్ధం చేసుకుంటే వైసిపి అధిష్టానం ఆయనకు టికెట్ నో చెప్పింది. ఎక్కడో మాజీ ఐపీఎస్ గా ఉన్న ఇక్బాల్ కు టికెట్ ఇచ్చి బరిలోకి దింపింది వైసిపి. 2024 లో నైనా తనకు టికెట్ వస్తుందని ఆశించిన నవీన్ కు నిరాశే ఎదురయింది. బెంగళూరులో నివాసం ఉంటున్న దీపికా అనే మహిళా అభ్యర్థిని అనూహ్యంగా రాజకీయ తెరమీదకి తీసుకొచ్చి ఆమెకు టికెట్ ఇచ్చేసింది వైసిపి అధిష్టానం. మహిళా అభ్యర్థి అనే కనీస సెంటిమెంట్ కూడా లేకుండా బాలకృష్ణ మరింత భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించారు, హిందూపురం ఓటర్లు. పార్టీ అధిష్టానం నుండి ఎంత ఎదురుగాలి వేసినప్పటికీ పార్టీని వీడకుండా తన క్యాడర్ను చెక్కుచెదరకుండా కాపాడుకుంటూ వస్తున్నారు నవీన్ నిశ్చల్. ఎమ్మెల్యే బాలకృష్ణపై పోటీ పడాలంటే అంత ఈజీ కాదు అంటున్నారు లోకల్ రాజకీయ విశ్లేషకులు. మరి బాలకృష్ణకు దీటైన వ్యక్తి వైసీపీలో ఎవరు ఉంటారన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. వైసిపి అధిష్టానం సీరియస్ గా తీసుకుని బలమైన మాస్ ఫాలోయింగ్ ఉన్న నవీన్ కు ఇంచార్జ్ పదవి బాధ్యతలు అప్పగిస్తారన్నది ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ గా ప్రచారంలోకి వచ్చింది. మూడుసార్లు ఓడిపోయి రెండుసార్లు టికెట్ లేకపోయినా అలాంటి నాయకుడికి వైసిపి ప్రాధాన్యత కల్పిస్తుందా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. హిందూపురంలో వైసిపి బలోపేతం కావాలంటే మంచి మాస్ ఫాలోయింగ్ ఉన్న నవీన్ నిశ్చల్ లాంటి నాయకుడు అవసరమని పలువురు రాజకీయ విశ్లేషకులు మేధావులు సూచనప్రాయంగా తెలియజేస్తున్నారు. వైసిపి అధిష్టానం ఎటువైపు అడుగులేస్తుందో వేచి చూడాల్సిందే.

విద్యార్థినీలకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు బాల్య వివాహాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సీనియర్ సివిల్ జడ్జ్ వాసుదేవన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జ్ వాసుదేవన్ మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యవివాహాల పట్ల అవగాహన కల్పించారు. ఈ వ్యాస రచన పోటీ యందు గెల్పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమ మందు సుదర్శన్ ప్రిన్సిపల్,గవర్నమెంట్ జూనియర్ కాలేజ్,శ్రీనివాసులు బార్ ప్రెసిడెంట్ లెక్చరర్లు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

జోరుగా సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది. మండల వ్యాప్తంగా ఇప్పటికీ ఇప్పటివరకు 8 వేల సభ్యత్వాలు నమోదు చేసినట్లు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు తెలిపారు. శనివారం గుంటిపల్లి,మామిడికుంట క్రాస్, గ్రామాల్లో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు శ్రీనివాసులు, వెంకటేశు, భాగ్యమ్మ, అశోకు, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణీలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని తెలిపారు. శనివారం ఉరవకొండ ఆర్టీసీ డిపోను ఆర్ఎం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆర్టీసీ బస్టాండులో ఉన్న ప్రయాణీకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రైవర్లు, కండెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ ఉరవకొండ లో ప్రయాణీకులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని, దీంతో పాటు ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్ల ఎర్పాటు చేయిస్తామన్నారు. జిల్లాలో 8 డిపోలకు 80 కొత్త బస్సులు మంజూరు అయ్యాయని ఇందులో ఆర్టీసీ 46, హైయ్యార్ ,34 బస్సులు ఉన్నాయన్నారు. ఉరవకొండ డిపోకు సూపర్ లగరీ -2. అల్ట్రాడీలక్-2, పలె వెలుగు-1 ఉన్నాయన్నారు.జిల్లాలో జనవరి 1-2020 తరువాత చనిపోయిన ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలలో అర్హులైన వారిని గుర్తించి కారుణ్య నియమకాలు చేపట్టడానికి చర్యలు తీసుకున్నామన్నారు. మొత్తం 70 ఖాళీలు ఉండగా ఇప్పటి వరుకు 81 దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిశీలిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలలోని 8 డిపోల్లో 516 సర్వీసులు ఉన్నాయని వీటి ద్వారా రోజు 1.56 లక్షల మంది ప్రయాణీకులకు వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ డిపో మేనేజర్ బాలాజీదయాళ్, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప విగ్రహం వితరణ

విశాలాంధ్ర-రోళ్ల: మండల పరిధిలోని హల్లికేర గ్రామ పంచాయతీలో శనివారం అయ్యప్ప స్వామి విగ్రహాన్ని జడ్పీటీసీ ఉమేష్ వితరణ చేశారు. ఆగ్రామంలో మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులకు జడ్పీటీసీ ఉమేష్ ఉదారంగా విగ్రహాన్ని అందజేశారు. ఈసందర్భంగా భక్తిశ్రద్దలతో అయ్యప్ప విగ్రహానికి జడ్పీటీసీ ఉమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు వారి కుటుంబానికి ఆయురారోగ్య ఐశ్వర్య ప్రాప్తి కలగ చేయాలని అయ్యప్ప భక్తులు కోరారు.

బిజెపి మండల అధ్యక్షుడుగా షేక్ బాబ్జాన్

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల బీజేపీ అధ్యక్షునిగా షేక్ బాబ్జాన్ ని ఎన్నుకున్నట్లు బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ నాయుడు తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఆర్వో ఉత్తమ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్,మండల ఎన్నికల అధికారి వెంకటేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు శరత్ రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు మైనుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ బాబ్జాన్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గురివిరెడ్డి, రామ్మోహన్,పార్టీ సీనియర్ నాయకులు కె వెంకటరమణ,లక్ష్మినర్సు,మోహన్ రెడ్డి,సమీవుల్లా ,జయరాం,చాంద్ బాషా,మహేష్,రవి,నాగార్జున నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

పారామెడికల్ సిబ్బందితో నెలవారి సమీక్ష

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు కుష్టు వ్యాధి విభాగం జిల్లా అధికారి డా.అనుపమ జేమ్స్ అధ్యక్షతన జిల్లాలోని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లకు నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా అనుపమ జేమ్స్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల పరిధిలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలని ప్రతి ఒక్క కేసును తొలిదశలోనే గుర్తించడం వల్ల. అంగవైకల్యం నుంచి రక్షించవచ్చు అన్నారు. కుష్టు వ్యాధి గురించి ప్రజలకు ఉన్న అనుమానాలు అపోహలు ను అవగాహనా కార్యక్రమాలు ద్వారా తొలగించాలని తెలిపారు. ముఖ్యంగా కుష్టు వ్యాధి అతి సాధారణ మైనదని. కుష్టు వ్యాధి ఏ దశలో వున్నా 6 నెలలు, లేదా 12 నెలలు. బహుళ ఔసుధ చికిత్సతో నయమతుందని తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు మందులు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. కుష్టు వ్యాధి వల్ల స్పర్శ కోల్పోయి అంగవైకల్యం ఏర్పడి వారు జిల్లా కుష్టు వ్యాధి అధికారి సంతకంతో ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టు కొంటె 6 వేల రూపాయల పెన్షను పొందవచ్చని అలాంటి అర్హత కలిగిన వారిని గుర్థించి వారికీ సహకరించాలని సిబ్బందిని కోరారు. అంగవైకల్యం ఉన్నవారికి శాస్త్ర చికిత్సలు ద్వారా నయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం నందు సిబ్బంది డా .గంగాధర్ రెడ్డి, డా శివారెడ్డి, పారామెడికల్. అధికారి. నాగన్న, హెచ్ఈఓ. సత్యనారాయణ, పారామెడికల్ అధికారులు, రాముడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా పే చర్చను విజయవంతంచేయండి

విశాలాంధ్ర-బుక్కపట్నం: పరీక్ష పే చర్చా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు న్యూఢిల్లీలోని భారత మండపంలో జనవరి 14వ తేదీ వరకు పరీక్ష పే చర్చా కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు మెయిల్ ఐడి లేదా ఫోన్ నందు ఆన్లైన్లో ద్వారా 6 నుంచి 12వ తరగతి చదువు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని అందులో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానము నింపవలెనని తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి అడగవలసిన ప్రశ్నలు 500 అక్షరాలు మించకుండా జీవన నైపుణ్యాలు,పరీక్షల ఒత్తిడి, పరీక్షలకు ఏ విధంగా తయారు కావడంవంటి అంశాలను సబ్మిట్ చేయాలని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గుర్తింపు పొందిన పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

విద్యారినీలకు వివిధ అంశాలపై అవగాహన

విశాలాంధ్ర-బుక్కపట్నం: శనివారం మండల కేంద్రంలోని ఎంజిబి స్కూల్ నందు విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మహిళా స్టేషన్ సీఐ గోపీనాథ్ రెడ్డి,మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనలపై విద్యార్థినిలు చైతన్యవంతంగా ఉండాలని, బాలికలపై జరుగుతున్న సంఘటనలు, సైబర్ క్రైమ్స్, బాల్య వివాహాల, ఫోక్సో చట్టంవంటిఅంశాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వము బాలికల కోసం ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చిందని, హెల్ప్ లైన్ నంబర్లను వినియోగించుకొని విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్త మృతికి నాయకులు సంతాపం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కురుబావాండ్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త .మల్లికార్జున, తండ్రి నాగప్ప 75 సంవత్సరాలు శనివారం మరణించిన విషయం తెలుసుకుని మాజీ వాల్మీకి కార్పోరేషన్ ఛైర్మెన్ వైఎస్ఆర్సీపీ వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పొగాకు రామచంద్ర, మండల కన్వీనర్ పుప్పం సుధాకర్ రెడ్డి,పట్టణ కన్వీనర్ బోయ నరసింహ,దుద్దెబండ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి వైశాలి జయశంకర్రెడ్డి ,కొండలరాయుడు,కృష్ణారెడ్డి ,గోపాలరెడ్డి, నాగప్ప పార్థివ దేహానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు వైస్ సర్పంచ్ రామాంజినేయులు,నరసింహుడు, లింగేష్ ,మూర్తి, నరసింహ, చన్నకేశవులు, నాగేంద్ర, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

అయ్యప్ప గ్రామోత్సవం

విశాలాంధ్ర-శెట్టూరు: మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మండల పూజ ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం సన్నిధిలో అయ్యప్ప స్వామి పడిపూజ వివిధ రకాల పూలతో అలంకరించారు. అన్నదాన నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకి గ్రామ పురవీధుల అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తిని ప్రతిష్టించి ప్రధాన వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.

30న నిరసన దీక్షలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 30వ తేదీన సిపిఐ, సిపిఎం పార్టీల తోపాటు 10 వామపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాని జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, ఆ పార్టీ నాయకుల సుల్తాన్, చన్నరాయుడు, సిపిఎం పార్టీ నాయకులు మధుసూదన్ నాయుడు రంగారెడ్డి తెలిపారు. శనివారం ఉరవకొండలో వారి విలేకరులతో మాట్లాడుతూ ఉరవకొండలో చేపట్టే నిరసన కార్యక్రమానికి ప్రజా సంఘాల, ప్రజాస్వామ్యవాదులు నాయకులు సహకరించి విజయవంతం చేయాలని పులుపు నిచ్చారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: స్థానిక పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వి.రత్న శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లాకప్ గదులను,పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి యుక్తవయస్సు పిల్లలకు మైబైల్ వాడకం,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి,బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ శివన్నారాయణ స్వామి,రూరల్ సిఐ నాగేంద్ర, స్థానిక ఎస్సై వలి బాషా,ఎస్సైలు నరసింహుడు,మక్బూల్ భాష,ఏఎస్సై కిషోర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ నరసింహమూర్తి ,సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఆత్మకూరు:మండల పరిధిలోని బి.యాలేరు గ్రామానికి చెందిన నిరుపేద టీడీపీ కార్యకర్త గుండె ఆపరేషన్ చేయించుకున్న బ్రహ్మయ్యను శనివారం పరామర్శించి వైద్య ఖర్చులకు గాను రూ.పది వేలు అందచేసిన మండల టిడిపి సీనియర్ నాయకులు మదిగుబ్బ మల్లికార్జున రెడ్డి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని , అవసరమైనప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అక్కడే వున్న మండల తెలుగుదేశం నాయకులతో మండల టిడిపి సభ్యత్వం పై ఆరా తీస్తూ దాదాపు సభ్యత్వం పూర్తీ కా వచ్చిందని చెప్పడంతో ఆ మొత్తాన్ని తానే చెల్లిస్తానని అక్కడికక్కడే మల్లికార్జునరెడ్డి మండలానికి చెందిన రూ.50వేల సభ్యత్వ మ్మొత్తాన్ని మండల ఇంచార్జి బాలాజీ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, శశాంక్ చౌదరి మదిగుబ్బ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దాలి నరసింహులు, సాగునీటి సంఘం చైర్మన్ రంగప్ప, రాజేంద్ర ,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికి కృషి చేస్తా

విశాలాంధ్ర-శింగనమల: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన ఎం.శ్రీనివాసులు నాయక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఆలూరు సాంబశివారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బోకేనందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన సమస్యలపై ఉద్యమాలు. పోరాటాలు చేస్తూ, వైఎస్ఆర్సి పార్టీలో ఎన్నో పదవులు పొంది ఈరోజు గిరిజన విభాగానికి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు మరొకసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి కే యస్ జడ్పిటిసి నీలం భాస్కర్. వైస్ ఎంపీపీ సాకే లక్ష్మీనారాయణ. సుధీర్ నాయక్. జీపిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున నాయక్. సోమ్లా నాయక్. శోభా బాయ్. నాగరాజు నాయక్. భాస్కర్ నాయక్,అంజనేయులుతదితరులు పాల్గొన్నారు.